# బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

- పారాచూట్ నాయకులను నమ్మి మోసపోవద్దు
- ప్రజా సమస్యలపై పట్టున్న వ్యక్తిని
- నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓటెయ్యండి
- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలి
- బీఆర్‌ఎస్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్




వరంగల్‌చౌరస్తా: నరేందర్‌కు వీరతిలకం దిద్ది మంగళహారతి పడుతున్న మహిళలు

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 18: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ సర్కారుతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. 27వ డివిజన్‌లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓట్ల కోసం వచ్చే పారాచూట్ నాయకులను నమ్మి మోసపోవద్దని, స్థానిక సమస్యలు, వాటి పరిష్కారాలపై పూర్తిస్థాయిలో తనకు పట్టు ఉందని, కారు గుర్తుకు ఓటు వేసి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గోవిందరాజులస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన ప్రచారం లక్ష్మీపురంలోని బొడ్రాయి, ముదిరాజ్‌కాలనీ, హెడ్‌పోస్టాఫీస్, రైల్వే స్టేషన్, రాంఖీ విల్లాస్, యాకూబ్ పుర, అబ్బనికుంట వరకు సాగింది. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి వచ్చిన తాను కార్పొరేటర్, మేయర్, ఎమ్మెల్యేగా ఎదిగి ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నానని చెప్పారు. తనకు తూర్పు నియోజకవర్గ సమస్యలపై పూర్తిస్థాయి పట్టు ఉందని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి పట్టులేదన్నారు. కాంగ్రెస్ నాయకులు పచ్చగా ఉన్న తూర్పులో చిచ్చులు పెట్టి, మన బిడ్డలను బానిసలుగా మార్చుకునే ప్రమాదం ఉందని, వారి మాయమాటలను ఎవరూ నమ్మొద్దని కోరారు. వరంగల్ నగరంలో ఉన్న ఒక్కగానొక్క ఆజంజాహి మిల్లును కాంగ్రెస్ అమ్మితే... బీఆర్‌ఎస్ ప్రభుత్వం 1200 ఎకరాల్లో మెగా టెక్స్‌టైట్ పార్కును ఏర్పాటు చేసిందన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సీహెచ్ అనిల్‌కుమార్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పోలెపాక యాకూబ్, 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ రాజేందర్, రాజేశ్, ఆదినారాయణ, రాజ్‌కుమార్, శ్యామ్, సత్యం, సుధాకర్ పాల్గొన్నారు.



వరంగల్‌చౌరస్తా: యువకులతో కలిసి చిందేస్తున్న వృద్ధుడు



పోచమ్మమైదాన్: ఎమ్మెల్యే నరేందర్‌కు మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తున్న కుల సంఘాల సభ్యులు

### 'తూర్పు'ను ఎంతో అభివృద్ధి చేశా..

పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని తాను ఎంతో అభివృద్ధి చేశానని, అందుకే మరోసారి ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్నానని నన్నపునేని నరేందర్ అన్నారు. 12వ డివిజన్ దేశాయిపేటలోని యాదవ, గౌడ, రజక, రెడ్డి పలు కుల సంఘాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపి ఏకగ్రీవం చేసిన తీర్మాన ప్రతులను ఎమ్మెల్యే నరేందర్‌కు అందజేశారు. అలాగే, ఎమ్మెల్యే సమక్షంలో తాము కారు గుర్తుకే ఓటు వేస్తామని, ఇతర పార్టీలను నమ్మబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. దేశాయిపేటలోని ప్రతి వీధిలో రోడ్లన్నింటినీ అద్దంలా మార్చానని, ప్రతి కమ్యూనిటీకి ఆత్మగౌరవ భవనం నిర్మించానని తెలిపారు. అలాగే, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో కాంగ్రెస్, బీజేపీ విఫలమయ్యాయని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో తూర్పులో తాను ఊహించని అభివృద్ధి చేసినట్లు వివరించారు. నాడు దేశాయిపేటను గ్రామీణ ప్రాంతంగా గత పాలకులు చూశారని, నేడు నియోజకవర్గంలోనే రోల్ మోడల్‌గా మారిందని వివరించారు. దేశాయిపేటలో పోచమ్మ గుడి పక్కన ఉన్న స్థలంలో ప్రజల కోరిక మేరకు ఆలయం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకుడు రాకేశ్‌రెడ్డి, కార్పొరేటర్ కావటి కవిత, దిడ్డి కుమారస్వామి, బస్వరాజు కుమారస్వామి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సోల రాజు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా

గిర్మాజీపేట: తనపై నమ్మకంతో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. శుక్రవారం రాత్రి 25వ డివిజన్ మండిబజార్‌లో బీఆర్‌ఎస్ నాయకులు భూపాల్, జాకీర్ ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన ఫైజల్, ఫిరోజ్, ఆకాశ్, జావేద్, నాగరాజు, సోహైల్, ఇమ్రాన్, గౌస్‌తో పాటు వందమంది యువకులను శివనగర్‌లో బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. నన్నపునేని గెలుపులో భాగస్వాములం అవుతామని ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు స్పష్టం చేశారు.

### అభివృద్ధి నిరోధకుల మాటలు నమ్మితే అధోగతే..

గిర్మాజీపేట: అభివృద్ధి నిరోధకుల మాటలు నమ్మితే అధోగతేనని నన్నపునేని అన్నారు. శనివారం రాత్రి ఆయన 33వ డివిజన్‌లోని ఎస్‌ఆర్‌ఆర్‌తోట, సీఆర్‌నగర్, 60 ఫీట్లరోడ్, శాంతినగర్, పెరుకవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు ఏమీచేయని కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఓట్లు అడిగేందుకు అనర్హులని, ఈ విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

# ప్రచారంలో దూకుడు

- బీఆర్‌ఎస్ నేతల ముమ్మర ప్రచారం
- నన్నపునేని గెలుపు కోసం ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన
- 'తూర్పు'లో గులాబీ శ్రేణుల సందడి
- పార్టీ మ్యానిఫెస్టోపై అవగాహన

కరీమాబాద్, నవంబర్ 18: కారు గుర్తుకు ఓటువేసి వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను 41వ డివిజన్‌లో కార్పొరేటర్ పోశాల పద్మ ఆధ్వర్యంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పోశాల పద్మ మాట్లాడుతూ మరోసారి నన్నపునేనిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే తూర్పు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పోశాల స్వామి, కలకోట్ల రమేశ్ పాల్గొన్నారు. 32వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ నరేందర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగపురి కల్పన, నాయకులు ఎంఏ జబ్బార్, మండ శ్యామ్, బత్తుల కుమార్, కొండ రాజు, తరాల రాజమణి, కళావతి పాల్గొన్నారు.

### నన్నపునేనిని మరోమారు ఆశీర్వదించాలి

గిర్మాజీపేట: ఎమ్మెల్యేగా నన్నపునేని నరేందర్‌ను మరోమారు ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచార జోరును పెంచారు. శనివారం 25, 26, 28, 33 డివిజన్‌లో కార్పొరేటర్లు బస్వరాజు శిరీష, బాలిన సురేశ్, గందె కల్పన, బీఆర్‌ఎస్ నేత ముష్కమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో గడపగడపకూ వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించి నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే, 28వ డివిజన్ సాయి నగర్‌కాలనీకి చెందిన బర్మా స్వామి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆయనతోపాటు మరో 50 మంది మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్‌బాబు, బీఆర్‌ఎస్ నేత గందె నవీన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో శ్రీనాథ్, శ్యామ్, నెల్సన్, రమేశ్, అమీన్, యాకూబ్‌పాషా, బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



కరీమాబాద్: ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ పోశాల పద్మ



కరీమాబాద్: 32వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

### అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ఎజెండా

వరంగల్‌చౌరస్తా: రాష్ర్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం, ప్రజా సంక్షేమాన్ని మరింత మెరుగుపర్చడమే బీఆర్‌ఎస్ ప్రధాన ఎజెండా అని డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ అన్నారు. 36వ డివిజన్‌లోని ఏసీరెడ్డి నగర్, పుప్పాలగుట్ట, చింతల్, జ్యోతిబసు నగర్, శాంతినగర్, చంద్రవదన కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడిచిన పదేళ్లలో డివిజన్‌లో కనిపిస్తున్న అభివృద్ధి మార్కును చూసి కారు గుర్తుకు మరోసారి ఓటు వేయాలని కోరారు. అలాగే, ఐదేళ్లలో ఎమ్మెల్యే నన్నపునేని తూర్పు నియోజకవర్గంలోని ప్రతి కాలనీకీ రోడ్డు సౌకర్యం కల్పించారని, తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. ప్రతి ఒక్కరూ నన్నపునేనికి మద్దతుగా నిలవాలని కోరారు. యువతను భయభ్రాంతులకు గురిచేసి కాషాయ కండువాలు కప్పిన బీజేపీ నాయకులను ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. తిరిగి వారు బీఆర్‌ఎస్‌లో చేరగా ఆమె ధైర్యం చెప్పారు. దిగజారుడు రాజకీయాలు చేస్తున్న బీజేపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, మర్రి శ్రీనివాస్, ఎదునూరి గణేశ్, వల్లపు రాములు, రాజ్‌కుమార్, సుధాకర్, శ్రీకాంత్, శేఖర్, కొమురయ్య, ఫారూఖ్, ఫిరోజ్, అలీ, అంకుస్ సుల్తాన్, రాజు, కిరణ్, ఇంతియాజ్, మజ్ను, గౌస్, షమీమ్, రజియా, ఎండీ అర్షద్, జావీద్, అజీమ్, బాలు పాల్గొన్నారు.

### తుమ్మలకుంటలో విస్తృత ప్రచారం

పోచమ్మమైదాన్: నన్నపునేని నరేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 12వ డివిజన్ తుమ్మలకుంటలో విస్తృత ప్రచారం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ కావటి కవితా రాజు యాదవ్, డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే, వారికి కరప్రతాలు అందించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సోల రాజు, ప్రధాన కార్యదర్శి కాశెట్టి వేణు, నాయకులు మేరుగు సాంబయ్య, కూచన ఓదెలు, ఎండీ అక్బర్, పిండి నాగయ్య, పెండెం శంకరయ్య, కందకట్ల రమేశ్, పోతురాజు కేశవులు, ఆడెపు కల్పన, పెరబోయిన నాగరాణి, సంధ్య, అనూష, సాయి, రాజ్ పాల్గొన్నారు. అలాగే, 21వ డివిజన్ ఎల్‌బీనగర్‌లో కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నరేందర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అనిల్‌కుమార్, ప్రదీప్, ప్రమీల, సమ్మక్క పాల్గొన్నారు.







గిర్మాజీపేట: 25వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేత బీ శ్రీమాన్, వరంగల్‌చౌరస్తా: 36వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, పోచమ్మమైదాన్: 12వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కవిత